• అక్కడ నిగ్గుతేలుతుంది...

# మమ్మాటికీ నిజం

భార్యపై అనుమానం... పుట్టిన బిడ్డ ఎవరిదనే సందేహం! తండ్రిపై అపార గౌరవం... భార్య ఆరోపణలపై అసహనం! సంస్థలో నమ్మకంగా పని చేసినా చేయని తప్పునకు బలవుతున్నామనే చింత! కేసును తారుమారు చేస్తున్నారనే అనుమానం! స్థలం కొన బోయే ముందు ఆ పత్రాలు అసలువా? నకిలీవా? అనే సందిగ్ధం! ఈ సమస్యలకు చక్కని పరిష్కారం 'ట్రూత్‌ల్యాబ్స్'.



ట్రూత్‌ల్యాబ్స్ విధులు నిర్వహిస్తున్న నిపుణులు, పాలిగ్రాఫీ నిర్వహించే పరికరం

సిటీబ్యూరో, న్యూస్‌లైన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫోరెన్సిక్ లాబొరేటరీలో డైరెక్టర్‌గా పనిచేసి, దానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన కాజ పూర్ణచంద్ర గాంధీ ట్రూత్‌ల్యాబ్స్‌ని స్థాపించారు. గత ఏడాది అక్టోబరు 21న రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభమై ఆరు నెలల్లో 150కి పైగా కేసుల్ని పరిష్కరించింది. ఇక్కడ ఇచ్చే నివేదికలు న్యాయస్థానాల్లోనూ చెల్లుబాటవుతాయి. కోర్టులు కూడా క్లిష్టమైన కేసుల్లో ట్రూత్‌ల్యాబ్స్ అభిప్రాయాన్ని కోరుతున్నాయి. గతంలో ప్రభుత్వ లాబొరేటరీల్లో మాత్రమే అందుబాటులో ఉన్న పాలిగ్రాఫీ (నిజనిర్ధారణ పరీక్షలు), డీఎన్ఏ, ఫింగర్ ప్రింటింగ్, క్వశ్చన్డ్ డాక్యుమెంట్స్, మెడికో లీగల్ తదితర విభాగాలన్నీ ట్రూత్‌ల్యాబ్స్‌లో ఉన్నాయి. ప్రభుత్వ లాబొరేటరీల్లో

## చక్కని పరిష్కారం

- 8 నెలల్లో 150కి పైగా కేసులు
- క్వశ్చన్డ్ డాక్యుమెంట్స్ తాకిడి

మిగతా 8వ పేజీలో ▶

▶ 7వ పేజీ తరువాయి

కేవలం పోలీసులు, కోర్టుల ద్వారా వచ్చిన కేసుల్నే స్వీకరిస్తారు. ట్రూత్‌ల్యాబ్‌ని ఎవరైనా ఆశ్రయించవచ్చు. కొన్ని సమస్యలపై అందరూ పోలీసుల్ని, కోర్టుల్ని ఆశ్రయించలేరు. ఈ తరహా బాధితులకు సాయం చేయడానికి అవసరమైన అత్యాధునిక ఉపకరణాలన్నీ ఈ ల్యాబ్స్‌లో అందుబాటులో ఉన్నాయి. విశ్వసనీయతలోనూ, కేసు వివరాల్ని గోప్యంగా ఉంచడంలోనూ ఇక్కడ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాధితుల, అనుమానితుల వివరాల్ని క్లయింట్లకు తప్ప మరెవరికీ తెలియనివ్వరు.

### న్యాయస్థానాలకూ విశ్వాసమే...

సరైన విద్యార్హత, శిక్షణ, అనుభవం కలిగిన నిపుణులిచ్చే నివేదికలు సాక్ష్యాలుగా చెల్లుతాయని 'ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్'లోని సెక్షన్ 45 స్పష్టం చేస్తోంది. దీని ప్రకారం ట్రూత్‌ల్యాబ్స్‌లో ఉన్న నిపుణుల నివేదికలకు న్యాయస్థానాల్లోనూ విలువుంది. ఈ సంస్థ ఎడ్వయిజరీ బోర్డులో మాజీ చీఫ్ జస్టిస్‌లు ఎం.ఎన్.వెంకటాచలయ్య, ఎం.జగన్నాథరావు, వీఎస్ మలిమట్‌తో సహా పలువురు మాజీ ఐపీఎస్, ఐఏఎస్‌లు సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు అనేక జాతీయ-అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలు, ఫోరెన్సిక్ లాబొరేటరీల్లో పని చేసిన నిపుణులు ట్రూత్‌ల్యాబ్స్‌లో అందుబాటులో ఉంటారు. ఇన్ని అర్హతలు, అనుభవం ఉన్న వ్యక్తుల ద్వారా వచ్చే నివేదికల్ని న్యాయస్థానాలూ సాక్ష్యాలుగా పరిగణిస్తాయి. మరోపక్క మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచీ అనేక కోర్టు రిఫర్ కేసులూ ట్రూత్‌ల్యాబ్స్‌కి వస్తున్నాయి. ఇప్పటి వరకు కడప, ఖమ్మం, పశ్చిమ గోదావరి, హైదరాబాద్, కర్నూలు, ప్రకాశం, కృష్ణా జిల్లాల్లోని అనేక న్యాయస్థానాలు వివిధ పత్రాలకు సంబంధించి విశ్వసనీయతను తెలపాల్సిందిగా ట్రూత్‌ల్యాబ్స్‌ని కోరాయి.

- మాదాపూర్‌కి చెందిన ఉన్నత కుటుంబంలో రూ. కోటి ఖరీదు చేసే ప్లాటినం గాజు పోయింది. అదే రోజు వారింటికి ఓ స్నేహితురాలు వచ్చి వెళ్లింది. వీరి మధ్య 20 ఏళ్ల స్నేహం ఉన్నా... ఆమెపై అనుమానం కలిగింది. బాధితులు ట్రూత్‌ల్యాబ్స్‌ని ఆశ్రయించారు. అనుమానితురాలితో పాటు మరి కొందరికి పాలిగ్రాఫీ (నిజనిర్ధారణ పరీక్షలు) చేసిన ల్యాబ్స్ వర్గాలు ఆ స్నేహితురాలు నిర్దోషి అని చెప్పడంతో పాటు అసలు దొంగ గుట్టు రట్టయింది. ఇలాంటి ఉదాహరణలెన్నో..

### 'ముందస్తు' కేసులూ అనేకం...

ఇటీవల నగరంలో భూమి విలువ పెరిగింది. నకిలీ రిజిస్ట్రేషన్లు, బోగస్ డాక్యుమెంట్ల బెడదా పెరిగింది. స్థలాల క్రయవిక్రయాల్లో ఏమరపాటుగా ఉంటే భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి. దీంతో పలువురు ట్రూత్‌ల్యాబ్స్‌ని ఆశ్రయిస్తున్నారు. కొనదలచిన స్థలం పత్రాల్ని క్వశ్చన్డ్ డాక్యుమెంట్ విభాగంలో పరీక్షించడం ద్వారా అసలువా, నకిలీవా చెప్పాలని కోరుతున్నారు. ట్రూత్‌ల్యాబ్స్‌కి అలాంటివి 50 కేసుల వరకు వచ్చాయి. ట్రూత్‌ల్యాబ్స్‌లో కేవలం నిర్వహణ ఖర్చుల్ని మాత్రమే రుసుముగా వసూలు చేస్తారు. కేసుల స్థాయి, నిర్వహించాల్సిన పరీక్షల్ని బట్టి ఈ రుసుము ఉంటుంది.

### ట్రూత్‌ల్యాబ్స్‌ని సంప్రదించండిలా...

చిరునామా: ట్రూత్‌ల్యాబ్స్, ఫ్లాట్ నెం. 402, ప్లాట్ నెం. 96, అపూర్వ టవర్స్, రోడ్ నెం. 2, బంజారాహిల్స్-34
ఫోన్: 040-23390999
ఫ్యాక్స్: 040-23390888
మొబైల్: 9490690222
ఈ-మెయిల్: ttruthlabsindia@gmail.com
వెబ్‌సైట్: www.truthlabsindia.org